
# పెద్దల సబ్బాతుబడి పాఠములు
# యెహోషువ గ్రంథము
# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

11వ పాఠం డిశంబరు 6-12

# వాగ్దాన దేశములో జీవించుట

**సబ్బాతు మధ్యాహ్నము** **డిశంబరు 6**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహోషువ 22; ఎఫెసి 6:7; యోహాను 7:24; సంఖ్యా 25; సామెత 15:1; 1పేతురు 3:8,9.**

**కంఠతవచనం : "మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును" (సామెతలు 15:1).**

ఒక సమాజములో జీవించడమంటే కొన్ని సమయాలలో ప్రజల మధ్య వివాదములకు మరియు ఉద్రిక్తలకు దారితీయవచ్చును. ముఖ్యముగా క్రైస్తవ సంఘమనే సమాజములో మనుష్యులు వివిధ నేపథ్యములకు, సామాజిక అంతస్తులు, వేరువేరు సంస్కృతులకు చెందినవారుంటారు కనుక అందరూ ఒకే లక్ష్యము కొరకు కలిసి పనిచేయుట లేక కలిసి జీవించుట సాధ్యమవ్వకపోవచ్చును.

ఈ వారం మనము యెహోషువ 22 చదువుకుందాము. ఇశ్రాయేలు ప్రజల మధ్యన గొప్ప విబేధం ఏర్పడుట వలన అది వారికొక సవాలుగా మారినది. యెహోషువా గ్రంథము యొక్క ఆరంభములోనే ఇశ్రాయేలీయులలో ఉన్న గోత్రములలో నుండి కొన్ని గోత్రములవారిని యోర్దాను నది దాటి అవతలికి వెళ్ళి మిగిలిన గోత్రములతో కలిసి వారు చేసే యుద్ధములో సహాయపడవలెనని యెహోషువ ఆజ్ఞాపించెను (యెహోషువ 1:12-18). వారు వచ్చిన కార్యము సమాప్తమైనది కాబట్టి వారు తిరిగి వారి గోత్రములకు వెళ్ళిపోవచ్చును. అయితే యోర్దానును తూర్పు ప్రక్కన ఒక బలిపీఠమును నిర్మించిరి. ఆ విషయములో యోర్దానుకు పశ్చిమ ప్రక్కనున్న గోత్రములలో కొంత ఆందోళన ఏర్పడినది.

ఇతరులు ప్రవర్తించిన విధానమును గూర్చి తొందరపడి ఒక అభిప్రాయమునకు రావడం ఎందువలన ప్రమాదకరమైన విషయము?

క్రైస్తవ సంఘములో ఐకమ్యతమును ఏవిధంగా ప్రోత్సహించి ఉంచగలము? కొన్ని పరిస్థితులు సమాజములో లేక సంఘాలలో సంభవించినపుడు వాటి విషయమైన మన మనస్సు కలవరపడకుండా మనము పిలువబడిన ఉన్నతమైన పిలుపును బట్టి విశాల దృక్పథముతో అందరి మంచిని కోరుకొనుట ఎందుకు చాలా ప్రాముఖ్యమైన విషయము? ఈ వారం పాఠములలో ఇటువంటి కొన్ని అంశాలను మనము అధ్యయనము చేయబోవుచున్నాము.

- డిశంబరు 13, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

ఆదివారం డిశంబరు 7

## నిబద్ధత లేక చేసిన వాగ్దానమునకు కట్టుబడి యుండుట

**యెహోషువ 22:1–8 చదువుడి. రూబేనీయులు, గాదీయులు, మనష్షే అర్ధగోత్రపు వారును చూపించిన నిబద్ధతను గూర్చి ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

ఇశ్రాయేలీయులందరి యోగక్షేమములను దృష్టిలో పెట్టుకొని, యొర్దాను అవతల ఒడ్డున ఉన్న ఇశ్రాయేలీయులలో కొన్ని గోత్రములవారు, యొర్దాను దాటి వచ్చిన గోత్రముల వారు కలిసి శత్రువుల మీద యుద్ధము చేసి వారికి అనుగ్రహింపబడిన భూభాగమును స్వాధీనపరచుకొని, నివాసములు ఏర్పాటు చేసుకొనే పోరాటములో యొర్దాను అవతల ప్రక్కనున్న గోత్రములవారు సహాయము చేయుటకు ముందుకు రావడమే కాకుండా వారు మీకు అండగా ఉంటామని చేసిన వాగ్దానమునకు, మోషే ఇచ్చిన సలహాలకు కట్టుబడియుండుట వారిలో ఉన్న ఐక్యతను చూపుతుంది. ఇశ్రాయేలీయుల అవసరాలు ఒకే విధమైనవి. అందరూ ఒకే ప్రజలై యున్నారని వారిచ్చిన మాటకు కట్టుబడియుండుటకు చూపించిన నిబద్ధత ఇక్కడ కనిపిస్తుంది. వారు ఇతర గోత్రములకు చెందినవారి సహోదరులతో కలిసి సుమారు 6–7 సం॥లు కనానీయులతో యుద్ధము చేసి జయించిరి. (యెహోషువ 11:18 ; యెహో 14:10; ద్వితియో 2:14తో పోల్చి చదువుడి). వారి భార్యలు, పిల్లలు, యొర్దానుకు తూర్పు ప్రక్కనున్న వారి గృహములలో ఉండగా వారికి గాయములు కలిగిన లేక యుద్ధములో మరణము ఎదురైనా, ఎంతో నిబద్ధతతో మోషే, యెహోషువాలు ఇచ్చిన సలహాలను అనుసరించి యుద్ధములో పాల్గొని వారి నిబద్ధతను నిరూపించుకున్నారు.

ఈ వాక్యములు పరోక్షముగా సహోదరులందరి మధ్య ఐక్యత ఉండాలనియు దాని యొక్క ప్రాధాన్యతను గూర్చియు వివరిస్తున్నవి. అయితే ఇశ్రాయేలీయులకు చెందిన గోత్రముల వారందరు వారికున్న భౌగోళిక మరియు ప్రకృతి పరమైన, స్వాభావిక సరిహద్దులు ఎవరికి వారివే ఉండగా, 4 సరిహద్దులు వారిని వేరు చేయుచుండగా అందరు ఒక దేశానికి చెందిన ప్రజలనే భావము, జాతీయ దృక్పథము వారిలో ఐక్యత ఉన్నదా? వారందరు భౌగోళిక సరిహద్దుల మధ్య విడగొట్టబడినవారైనను, అన్ని గోత్రములవారు ఒకే దేవునిని కలిగియున్నారనియు, వారందరు ఆ దేవునినే ఆరాధిస్తున్నారనియు, వారు ఆయన చేయబడిన ప్రజలుగాను, ఒకే దేశముగా ఉండి దేవుని నడుపుదల క్రింద మత రాజ్య వ్యవస్థగా కొనసాగుటకు అందరు సహకరించారా?

వారు తోటి ఇశ్రాయేలీయులకు సేవ చేయలేదు గాని, దేవుడే వారికి సేవ చేయమని ఇచ్చిన పిలుపును బట్టి, చిత్తశుద్ధితో అది యావెహ్ దేవుని కార్యమని తలచి నిబద్ధతతో పనిచేయుట వలన సాధ్యమైనదని యెహోషువ వివరించెను.

నూతన నిబంధనలో కూడా ఇదే నియమము కలదు. మనుష్యుల కొరకు మాత్రమే కాకుండా దేవుని కొరకు పనిచేయుచున్నారనే భావముతో పనిచేయాలని క్రైస్తవులను పౌలు హెచ్చరించాడు. (ఎఫెసి 6:7, కొలస్సి 3:23; 1థెస్స 2:4) విశ్వమంతటిని సృజించిన సృష్టికర్త పిలుపుకు పనిచేయుటకంటే ఇంకా విలువైన పని ఏముంటుంది?

అనుదిన జీవితంలో నిరుత్సాహానికి గురిచేసే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆ పరిస్థితులను విడిచి వెను తిరిగేలా శోధించవచ్చు. అయినా మన ప్రయత్నము విడువకుండా దేవుని శక్తి కొరకు ప్రార్థించి ఆయన లక్ష్యము మన ద్వారా నెరవేరేలా శక్తి మంతులుగా చేయునని వాగ్దానము చేయుచున్నాడు. మన ఉనికికి కారకుడైన ఆ సృష్టికర్త నిరుత్సాహములను తొలగించి ముందుకు సాగునట్లు ప్రోత్సహిస్తున్నాడు.

**యెహోషువ 25:5,6లో ఇతర గోత్రములకు వారి యుద్ధములలో సహాయపడుటకు వచ్చిన యోర్దాను అవతల వున్న గోత్రములవారు, వారు వచ్చిన పనిని ముగించుకొని వారి గృహాలకు వెళ్ళే సమయములో యెహోషువా వారిని ఆశీర్వదించి, దేవుని యెడల విశ్వాసముతో జీవించమని చెప్పెను. ఇపుడు చేసే దానికన్నా ఇంకా ఎక్కువగా సంఘములో ఉన్న విశ్వాసుల యెడల మన బాంధవ్యం ఎట్లు బలపడును?**

**సోమవారం** **డిశంబరు 8**

## నిందారోపణలు

**యెహోషువ 22:9-20లో తిరిగి వారి గృహాలకు వెళ్ళుచున్న గోత్రముల యొక్క వృత్తాంతము చదువుడి. పశ్చిమ యోర్దాను వైపు ఉన్న గోత్రాలవారు, తూర్పుయోర్దానువైపు ఉన్న వారిపై నిందలు మోపినవేమిటి? ఎంతవరకు ఈ ఆరోపణలు రుజువైనవి?**

1వ వచనములో పేర్కొనబడినట్లు, రూబేనీయులు, గాదీయులు మొదలగునట్లుగా కాక రూబేను కుమారులు, గాదు కుమారులు, మనష్షే అర్ధ గోత్రము అని ఇక్కడ వారిని పిలువబడినారుగాని, 'ఇశ్రాయేలు కుమారులని' పిలువకపోవుటచే వేరే గుర్తింపును వారికి కేటాయించినట్లుగ, తేడా కనిపిస్తుంది. (యెహోషువ 22:11).

ఇక్కడ ఇవ్వబడిన వివరణ "ఇశ్రాయేలీయు సర్వ సమాజము" అనగా పశ్చిమ యోర్దాను వైపున 9 గోత్రాలు ఒక అర్ధ గోత్రములను సూచిస్తుంది. దీని ప్రకారము చూస్తే ఇశ్రాయేలు గోత్రాల మధ్య విబేధము వచ్చినట్లుగా కనబడుచున్నది. 12 గోత్రములు రెండు గుంపులుగా విడిపోయినట్లు స్పష్టమగుచున్నది. దీని ప్రకారము యోర్దానుకు తూర్పున ఉన్న గోత్రముల వారిని ఇశ్రాయేలు గోత్రములుగా పరిగణించాలా లేక వద్దా అనే ప్రశ్న అంతర్లీనముగా కనిపిస్తుంది.

ఈ వృత్తాంతమునకు సున్నితమైన ముగింపు చూడవచ్చు. యోర్దానుకు తూర్పు దిక్కున ఉన్న ఇశ్రాయేలు గోత్రములవారు నిర్మించిన బలిపీఠమువలన యోర్దానుకు పశ్చిమాన ఉన్న ఇశ్రాయేలు గోత్రములు వారితో విబేధించుట వలన ఈ రెండు గుంపులమధ్య అనైక్యత వాతావరణము ఏర్పడింది. అయితే తూర్పు దిక్కున నిర్మించిన బలిపీఠము వలన కలిగిన పరిణామములకు గాని ఆ బలిపీఠము ఎందునిమిత్తమై నిర్మింపబడెనో అనే విషయములో సరియైన కారణాలను ఈ వాక్యము చూపించుటలేదు. బలిపీఠము యొక్క అర్థమేమై యుంటుందో అనే అంశము అస్పష్టతకు దారి తీసింది. దాని పూర్వపరాలను పరిశీలిస్తే మొదటగా యోర్దాను దాటినపుడు ఇశ్రాయేలీయులు దానిని దాటి కానానులో ప్రవేశించుటకు ఆ నది ఒడ్డుకు చేరియున్నారని యెహోషువ 3,4 అధ్యాయములు వివరిస్తున్నవి. ఆ సమయములో ఇశ్రాయేలీయులు కొంత భాగము జనాలు యోర్దానును వ్యతిరేక దశలో

దాటి వెళ్ళుటకు దాని ఒడ్డున చేరియున్నారు.

ఇరు పక్షాల వారు కొన్ని రాళ్ళను వేరువేరుగా సేకరించి రెండు చిహ్నములను నిర్మించిరి. మొదటి చిహ్నము జ్ఞాపకార్ధ చిహ్నముగాను, రెండవది ఆకర్షణీయమైన బలిపీఠముగా గుర్తించారు. ఇక్కడ ఈ రాళ్ళను ఎందుకు ఈ విధంగా నిలువబెట్టారు? అనే ప్రశ్న అక్కడ ఎదురైనది (యెహోషువ 4:6,22తో పోల్చి చూడుడి).

ఇక్కడ నిర్మింపబడిన బలిపీఠము బలియర్పణలు అర్పించుట కొరకా లేక అప్పటికే మత భ్రష్టత్వములోనికి దిగజారిపోయారా?

యెహోషువాతో గాని, ఎలియాజరుతో గాని లేక వారివారి గోత్రముల పెద్దలతో గాని సంప్రదింపులు జరపని కారణము చేత వారి మధ్యన ఒక భయంకరమైన పోరాటమునకు దారితీసే రీతిలో ఒకరినొకరు అపార్ధము చేసుకునే వీలు ఏర్పడినది.

**ఇతరులకు తీర్పు తీర్చకుడి అని యేసు మరియు పౌలు మనలను హెచ్చరించినపుడు వారు ఏవిషయాలను సూచించిరి? లూకా 6:37; యోహాను 7:24 మరియు 1కొరింథీ 4:5 చదువుడి. ఇతరుల ఉద్దేశాలను తప్పుగా అర్ధము చేసుకొని వారి విషయమై ఒక అభిప్రాయానికి రావడం ఎందుచే సులభమైన విషయము?**

**మంగళవారం** **డిశంబరు 9**

## గతము వెంటాడుచున్నది

**యెహోషువ 22:13-15 చదువుడి. అయితే ఇప్పుడు సంఖ్యా కాండము 25లో పేర్కొనబడిన దాని ప్రకారము ఇశ్రాయేలీయులలోని రెండు మరియు అర్ధగోత్రముల యొద్దకు మిగిలిన ఇశ్రాయేలీయులు సంప్రదింపులు జరుపుటకు వారు పంపించిన ప్రతినిధి వర్గమునకు నాయకత్వము వహించుటకు నాయకుడుగా ఫీనెహాసును ఎందుకు పంపించింది.**

..........................................................................................

స్వతంత్రమును ప్రకటించుకున్నారేమోయనే అభిప్రాయమునకు లేక వదంతులను పూర్తిగా నమ్మకముందే "ఇశ్రాయేలీయుల కుమారులని రెండుసార్లు పేరు పెట్టబడిన "తొమ్మిది" మరియు అర్ధగోత్రముల వారు కలిపి రెండు మరియు అర్ధ గోత్రము వారు నిర్మించిన బలిపీఠము యొక్క భావము ఏమిటని స్పష్టముగా తెలుసుకొనుటకు ఒక విచారణ బృందమును పంపించెను. ఆ విచారణ బృందమునకు ప్రధాన యాజకుడైన ఎలియాజరు యొక్క మరణానంతరము ప్రధాన యాజకత్వ బాధ్యతలను స్వీకరించుటకు వరుసక్రమములో ఉన్న ఎలియాజరు కుమారుడైన ఫీనెహాసును నాయకుడుగా నియమించెను (యెహోషువ 24:33). ఫీనెహాసు అప్పటికే ఒక యాజకుడుగా గుర్తింపు పొందెను. ఇశ్రాయేలీయులు బయెల్పెయోరులో మోయాబు రాండ్రతో వ్యభిచారము చేయసాగిరి. పాపమును అరికట్టుటలో ఫీనెహాసు ఒక బాధ్యతయుతముగా ప్రవర్తించుట వలన అందరి దృష్టిని అప్పటికే ఆకర్షించెను (సంఖ్యా కాండము 25).

"యాజకుడైన అహరోను మనుమడును ఎలియాజరు కుమారుడైన ఫీనెహాసు అది చూచి, సమాజము నుండి లేచి, యీటెను చేత పట్టుకొని పడకచోటికి ఆ ఇశ్రాయేలీయుని వెంబడి వెళ్ళి, ఆ యిద్దరిని అనగా ఆ ఇశ్రాయేలీయుని, ఆ స్త్రీని కడుపులో గుండదూసికొని

పోవునట్లు పొడిచెను. అప్పుడు ఇశ్రాయేలీయులలో నుండి తెగులు నిలిచిపోయెను (సంఖ్యా 25:7,8).

ఫీనెహాసుకు నిజముగానే కొంత పేరు ప్రతిష్టలు ఉన్నవి. నిజ నిర్ధారణ చేయుటకు ఏర్పాటు చేయబడిన ఆ బృందములోని ఇతర పెద్దలు తొమ్మిది మరియు అర్ధగోత్రమునకు చెందిన ప్రతినిధులు ఒక్కొక్క ప్రతినిధి తన తండ్రి గృహమునకు పెద్దగా (ఇశ్రాయేలీయులలోనే) గుర్తింపబడినవారు.

నిజనిర్ధారణ చేయుటకు ఏర్పడిన బృందము "ఈలాగు చెప్పుచున్నాడు" అనే ప్రవచన సంప్రదాయమైన అధికారిక రీతిలో అక్కడ జరిగిన తిరుగుబాటు మరియు ధర్మమును ఉల్లంఘించి చేసిన దైవ దూషణ అనే దోషారోపణను గూర్చి వారి స్పందన ఏమిటని అడిగిరి. ఇక్కడ గమనించవలసిన తేడా ఏమంటే యెహోవా దేవుడు మాట్లాడుట లేదు గాని దేవునికి చెందిన సర్వ సమాజము మాట్లాడుచున్నది (యెహోషువ 22:16) ఇశ్రాయేలు దేవునికి వ్యతిరేకముగా 'తిరుగుబాటు' విశ్వాస ఘాతుకము ఉల్లంఘన చేసియున్నారని వారి మీద నేరారోపణ చేయబడెను. ఆకాను చేసిన పాపము విషయములో కూడా "ఉల్లంఘన" అనే పదము గ్రీకుభాషలో ఉపయోగించబడెను (యెహోషువ 7:1) ఈ మాట మోషే వ్రాసిన 5 పుస్తకాలలో అనేకసార్లు కనిపిస్తుంది. ఉదా: లేవి 5:15; 6:2; సంఖ్యా 5:6,12 చూపించుట జరిగినది. ఒక ఉదాహరణ విశ్వాసఘాతుకమునకు రెండవది తిరుగుబాటును గుర్తు చేస్తున్నవి. అనధికారికముగా బలిపీఠమును నిర్మించుట మతభ్రష్టత్వమునకు, విగ్రహారాధనకు, అవినీతికి ద్వారాలు తెరచినట్లవుతుందని అదే జరిగితే దేవుని ఉగ్రత దేశమంతటి మీద రగులుకుంటుందనే భయమును తొమ్మిది మరియు అర్ధ గోత్రమునకు చెందిన బృందము తెలియపర్చిరి.

**గతములో కలిగిన వ్యతిరేక అనుభవాలు తిరిగి భవిష్యత్తులో ఎదురైతే వాటిని ఏవిధంగా ఎదుర్కొనాలో అవి సహాయపడును. ఆ దుర్ఘటనలను బట్టి నేడు పొరుగువారి యెడల అదేరీతిలో ప్రవర్తించకుండా దేవుని కృప మనకు ఏవిధంగా సహాయపడుతుంది?**

**బుధవారం** **డిశంబరు 10**

## ఒక మృదువైన జవాబు

**సామెతలు 15:1 నేపథ్యములో యెహోషువ 22:21-29 చదువుడి. యోర్దానుకు తూర్పువైపు నున్న గోత్రములు ఇచ్చిన జవాబునుండి ఏమి నేర్చుకొనగలము?**

..........................................................................................................

నేరారోపణ చేయబడిన వారి యొద్ద నుండి వచ్చిన జవాబు ముక్కుసూటిగాను వారి మీద మోపిన నేరమునకు తగినట్లుగానే చాలా శక్తివంతముగా ఇవ్వబడెను. వారిచ్చిన జవాబు అక్కడ తలెత్తిన సమస్యకు ప్రాతిపదికా పూర్వకముగాను నిర్మాణాత్మకముగాను ఉన్నది. ఆ జవాబు ఆ అధ్యాయమునకే ముఖ్య భాగముగా ఉంది. అంతవరకు ఎవరి మీదనైతే నేరారోపణ చేయబడెనో, ఆ గోత్రములలో వారు నేరుగా జవాబివ్వకుండా నేరారోపణలను నెమ్మదిగా

విన్నారు. వారి మీద తీవ్ర నేరారోపణలు చేసినను సహనము వహించి ఒక సామెత చెప్పినట్లు మాదిరికరమైన ప్రవర్తనను చూపించిరి. "మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును" (సామెతలు 15:1).

వారు జవాబునిచ్చుటకు సమయము వచ్చినపుడు వారు ఇశ్రాయేలీయుల దేవుని నామమును ముందుగా ప్రస్తావించారు. "దేవుళ్ళలో యెహోవా దేవుడు (ఎల్ ఎలోహిమ్ యావెహ్) యెహోషువ 22:22) దేవుళ్ళలో యెహోవా దేవుడని రెండు మారులు ఉచ్చరించినపుడు వారి శక్తిని పెంచి పెద్ద స్వరముతో ఉచ్చరించుట ద్వారా వారి మీద మోపబడిన నింద సత్యమునకు బహు దూరమనియు, వారి ఆలోచనలలో గాని అటువంటి ఆలోచనలేదని ఒక పవిత్ర భావముతో ప్రమాణము చేయుట ద్వారా, ఇశ్రాయేలులో ఒక అంతర్గత పౌర యుద్ధము సంభవించే పరిస్థితులు సద్దుమణిగే విధముగా వారిలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయగల్గిరి. ఏ పరిస్థితుల్లో, ఏ ఉద్దేశములతో ఆ బలిపీఠమును నిర్మించిరో దేవునికి సంపూర్ణముగా తెలుసనియు, అదేరీతిగా నిజ నిర్ధారణ చేయుటకు వచ్చిన బృందము వారు కూడా అర్ధము చేసుకొని మంచి ముగింపును ఆ సమస్యకు ఇస్తారని వారు ఆశించిరి. ఒకవేళ రెండు మరియు అర్ధగోత్రములకు చెందిన ఇశ్రాయేలీయులు ఉద్దేశపూర్వకముగా దేవునికి వ్యతిరేకమైన కార్యమును చేసియున్న యెడల దానికి వారు బాధ్యులే అనియు, అందుకు దేవుడు వారి మీద కక్ష తీర్చుకొనవచ్చునని దేవుని యెదుట ప్రకటించిరి. (ద్వితియో 18:19; 1సమూ. 20:16తో పోల్చి చూడుడి).

ఇక్కడ ఆశ్చర్యమును గొలిపే ఒక విషయమున్నది. ఒక ప్రక్కవారి మీద నేరారోపణ చేయుటకు ఆధారములు శూన్యము. బలిపీఠము కేవలం బలియర్పణలిచ్చే స్థలము మాత్రమే కాదు. మరొక ప్రక్క వారి నిజమైన ప్రేరణ, బహిరంగము చేయబడినది. మతభ్రష్టత్వమునకు వారు చేసిన కార్యము దారితీస్తుందనుకొనుటకన్నా వారు ఇశ్రాయేలుతో వేరుపడిపోతున్నారేమో అనే భయము వారిని ఆ పని చేయించింది. ఆవిధంగా ఇతర గోత్రములకున్నట్లు బలిపీఠములు నిర్మించుట మతభ్రష్టత్వము కాదని నిరూపించవచ్చును.

రెండవ అభిప్రాయము నిజమైనది. వారు దేవుని యందున్న భయముతో అనగా పశ్చిమ దిక్కునున్న గోత్రములవారు చేసినట్లు వీరును చేసారు. భౌగోళికముగా ఇశ్రాయేలీయులు స్వాస్థ్యముగా పొందిన భూమిని బట్టి ఐక్యత ఉన్నదనుట కన్నా దేవునికి వారు చూపించే ఆధ్యాత్మిక భక్తి నిజమైన కారణమైంది.

తూర్పుదిశలో ఉన్న గోత్రములవారు, వారి భావమును వివరించినపుడు ఎటువంటి నేరానికి పాల్పడని అపరాధులని చెప్పినపుడు పశ్చిమ దిశలో ఉన్న ఇశ్రాయేలు గోత్రము యొక్క ఆనందానికి అవధులు లేవు. వారు అనుమానించినట్లు అక్కడున్న పరిస్థితులు లేవని తెలిసినపుడు వారు తప్పుగా ఈ గోత్రముల మీద నేరారోపణ చేసారని తెలిసాక, వారి చిత్తశుద్ధిని బట్టి సంతోషించారు. ఇశ్రాయేలీయుల మధ్య అంతర్గత పౌరయుద్ధము జరుగకుండా పరిస్థితులు చక్కబడుటే కాక దేశమందు ఐక్యత నెలకొల్పబడెను.

**అబద్ధ నేరారోపణలు చేయబడినపుడు ఏవిధంగా పరిష్కరిస్తారు? మీ వైఖరికి సహాయపడే నియమాలు ఇతరులతో పంచుకొనుడి. స్ఫూర్తిని పొందుటకు కీర్తన 37:3-6, 34,37 చదువుడి)**

**గురువారం** **డిశంబరు 11**

## యుద్ధము చేయుట మానిరి

**యెహోషువ 22:30-34 చదువుడి. యుద్ధము మానుటకు ఇప్పటి మన కాలమునకు సంబంధించి, క్రైస్తవ సంఘములో ఐకమత్యముతో మెలగుటకు పై వాక్యాలలో పేర్కొనబడిన సంఘటన ద్వారా మనకు ఉపయోగపడే అంశాలు ఏమిటి? (కీర్తనలు 133; యోహాను 17:20-23 1పేతురు 3:8,9తో పోల్చి చూడుడి).**

..........................................................................................................

యెహోషువా 22లోని వృత్తాంతము ద్వారా సమాజములోను క్రైస్తవ సంఘములోను కుటుంబ వ్యవస్థలోను అనుదిన మానవ బాంధవ్యాలు సామరస్యముగా కొనసాగుటకు అవసరమైన అనేక నియమములు పేర్కొనబడినవి.

1. కొన్ని విషయాలలో తప్పు జరిగినపుడు లేక తప్పు జరిగినట్లు కనిపించినపుడు మన పరిశీలనలోనికి వచ్చిన సమాచారమును అణచి వేసే ప్రయత్నము చేసినపుడు కొన్నిసార్లు పరిస్థితులు చేయి దాటి వెళ్ళిపోయే విధంగా సమస్య జటిలము చేయుటకంటే, మన దృష్టికి వచ్చిన విషయాలను గూర్చి సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులు జరుపుట వలన కీడు జరుగకుండా నిలువరించవచ్చును.

2. వారిచ్చిన తీర్పును మీలో ఏ ఒక్కరు సమర్ధించినను, తొందరపడి తుది నిర్ణయాలు తీసుకొనకూడదు. తూర్పు యోర్దాను ఒడ్డున స్థిరపడిన ఇశ్రాయేలు గోత్రములందు మతభ్రష్టత్వమునకు లేక దైవదూషణకు పాల్పడ్డారని ఒక అబద్ధ నిర్ణయానికి పశ్చిమ యోర్దాను వైపునున్న ఇశ్రాయేలు గోత్రముల వారు వినిన సంగతులనుబట్టి తొందరపడి ప్రతీకార చర్యలు చేపట్టాలనే నిర్ణయానికి వచ్చారు. అది మంచి విధానము కాదు.

3. మీరు ఏర్పరచుకున్న నిర్ణయాలను బట్టి అక్కడి సమస్య యదార్థమైనదాలేక ఊహాజనితమైనదా అని ముందుగా తెలుసుకోవాలి. దాని విషయమై సంప్రదింపులు జరపాలి.

4. ఐకమత్యమును తీసుకొని వచ్చుటకు అవసరమైతే మీ అభిప్రాయాలను త్యాగము చేయుటకైనా మీరు సుముఖముగా ఉండాలి. తూర్పు యోర్దాను వైపు ఉన్న గోత్రములవారు వారికి పశ్చిమ యోర్దాను వైపు భూభాగములు లభించలేదని కోపముతో ఒకవేళ దైవదూషణకు పాల్పడిన యెడల, పశ్చిమ యోర్దానులో భూభాగమును కొంత తూర్పు యోర్దాను గోత్రములవారికి పంచి ఇచ్చుటకు సిద్ధపడ్డారు. వారికి చెందిన భూభాగమును ఇతర గోత్రములకు ఇచ్చుటకు ఒప్పుకున్నారు. అంతేగాని దేవుని నామము దూషింపబడకూడదు అని వారి అభిప్రాయము.

5. అబద్ధముగా గాని, నిజముగా గాని మిమ్ములను నిందించిన వారికి మృదువైన సమాధానము ఇచ్చుట ద్వారా, వారి కోపము చల్లారును. ఒకనిందకు జవాబుగా మరొక నిందతో జవాబు ఇచ్చినయెడల ఆ సమస్య పరిష్కారము కాదు, మరియు శాంతి సమాధానాలు

ఇరువురి మధ్య రావు. మిమ్ములను ఇతరులు అర్థము చేసుకోవాలని మీరు కోరినట్లే మీరు కూడా ఇతరులను అర్థము చేసికొనుటకు ప్రయత్నించండి.

6. శాంతి, సమాధానాలు తిరిగి నెలకొల్పబడినపుడు దానియందు ఆనందించి, దేవునిని స్తుతించుడి. ఇశ్రాయేలు జనాంగముతో అధిక శాతమునకు చెందిన గోత్రముల వారు, వారు ఊహించిన రెండు మరియు అర్ధ గోత్రములవారి ఉద్దేశములు దేవునికి వ్యతిరేకముగా చేసినవి కావు అని గ్రహించినపుడు అధికశాతము ఇశ్రాయేలీయులు నిజమైన ఆనందమును వ్యక్తపరచి, వారే తొందరపాటుతో ఒక దురభిప్రాయమునకు వచ్చినట్లు ఒప్పుకున్నారు.

ఒకవేళ తూర్పు యోర్దాను వైపునున్న గోత్రములవారు దైవదూషణ చేసి యున్న యెడల వారి మీదికి నిబంధన ద్వారా వచ్చే శిక్షను అమలుపర్చేవారే. ఐకమత్యము వాగ్వాదము ద్వారా ఏర్పడదు. సత్యమును అణచివేయుట ద్వారా లేక బైబిలు సూత్రములు విడుచుట ద్వారా ఐకమత్యము రాదు. క్రైస్తవ సంఘములో క్రమశిక్షణను, సంఘ కాపరి మరియు దేవుని వాక్యము యొక్క నడుపుదలతో అమలుపరచాలి తప్ప, ఎన్నడూ అనైక్యతకు దారితీసే విధముగా క్రైస్తవ సంఘ విషయాలు బయటకు వెళ్లకూడదు.

## శుక్రవారం — డిశంబరు 12

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్ "పితరులు మరియు ప్రవక్తలు" లోని "కానాను దేశము విభజింపబడెను". పుటలు 517–520 చదువుడి.

ఒక ప్రక్క పాపము చేసినపుడు ఆ సమస్యను పరిగణలోనికి తీసుకొనకుండా దానిని అరికట్టుటకు తగిన చర్యలు తీసుకొనకుండా ఉదాసీనముగా విడిచి పెట్టకూడదు. అయితే అదే సమయములో నిరాధారమైన అనుమానాలతో కఠిన తీర్పులివ్వడానికి కూడా సిద్ధపడకూడదు.

రూబేనీయులు మరియు వారితో ఉన్న ఇతర గోత్రముల వారు ప్రదర్శించిన వివేకము, ఇతరులు అనుకరించుటకు యోగ్యమైనది. యదార్థమైన మతమును ప్రోత్సహించుటకు వారు చిత్తశుద్ధితో చేసిన కార్యములను బట్టి, వారి మీదకు నిందలు తెచ్చుకున్నారు. అయినప్పటికి వారు ఆగ్రహించలేదు. వారు చేసిన కార్యములను సమర్థించుకొనుటకు మాట్లాడుటకు ముందు వారి మీద నిందలు వేసిన తోటి సహోదరులు ఏమి మాట్లాడనైయున్నారో, ఓపికతోను ఎంతో మర్యాదగాను అన్ని విషయాలు విన్నారు. అటుతరువాత వారు పరిపూర్ణముగా వారి యొక్క ఉద్దేశములను మరియు వారి యొక్క అమాయకత్వమును వివరించారు. ఆవిధముగా ఎంతో జఠిలమైన వ్యవహారమును చివరికి యుద్ధమునకు సహితము నడిపించే పరిస్థితిని కలిసి మెలిసి అన్యోన్యముగా పరిష్కరించుకున్నారు.

తప్పుడు నేరారోపణలు ఎదుర్కొనే న్యాయవంతులు కూడా నెమ్మదిగా ఇతరులకు విలువనిచ్చే విధముగా వారి మనస్సులను నొప్పింపచేయరాదనే గుణము కలిగి యుండాలి. మనుష్యులు ఇతరుల యెడల ప్రవర్తించే విధానమును గూర్చి వారి ఆలోచనలను గూర్చి దేవునికి తెలుసు. అందుచేత మన సమస్యను దేవుని చేతులలో పెట్టాలి. ఆయనయందు నమ్మకముంచిన వారిని ఎల్లప్పుడు గౌరవించును. ఎవరైతే క్రీస్తు యొక్క ఆత్మ ద్వారా ప్రేరేపించబడుదురో వారు దయ మరియు దీర్ఘకాలము సహించే గుణము కలిగి ఉంటారు.

దేవుడు తన ప్రజల మధ్య ఐక్యత మరియు సహోదర ప్రేమ నిలిచియుండాలని కోరుకుంటున్నాడు. క్రీస్తు తన తండ్రితో ఏవిధముగా ఐక్యపర్చబడియున్నారో అదే రీతిగా తన శిష్యులు కూడా ఐక్యమత్యముతో ఉండులాగున సహాయము చేయమని క్రీస్తు తాను సిలువ వేయబడక ముందు తన తండ్రికి ప్రార్థించెను. ఆయనను ఈ లోకములోనికి దేవుడు పంపెనని లోకము నమ్మునట్లుగా కూడా చేయుమని ప్రార్థించెను. ఈ అమూల్యమైన ఆశ్చర్యకరమైన ప్రార్థన మన దినముల వరకు, యుగయుగములు నిలిచియున్నవి. క్రీస్తు యొక్క మాటలు : మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు (యోహాను 17:20) "మనము సత్యమునకు సంబంధించిన ఏ ఒక్క నియమమును విడువకుండా దేవుని ప్రజలందరు ఐకమత్యముతో జీవించాలని ఆయన సంకల్పమైయున్నది" – ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 519, 520.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఫిలిప్పీ 2:3లో పౌలు ఇచ్చిన హెచ్చరిక మనలను, మన సహోదరులు, సహోదరీల మీద అపవాదులు వేయకుండా ఎట్లు సహాయపడును?

2. గత కాలములో చేసిన పొరపాట్లను బట్టి లేక పొందిన అపజయాలను బట్టి తరచూ ఎందుకు మనము అతి నటన చేస్తూ ఉంటాము? ఈ వైఖరిని మనము ఎట్లు తీసివేసుకొనగలము?

3. ఇతరుల అభిప్రాయాలను గౌరవించే విధముగా వారి మాటలను వినుట ఎంత ప్రాముఖ్యము? ప్రాంతీయ సంఘాలలో వినే సంస్కృతిని ఏవిధంగా అభివృద్ధి పర్చుకొనగలము (యాకోబు 1:19తో పోల్చి చూడుడి).

4. మనం జీవిస్తున్న సమాజంలో జీవితము, కుటుంబ బాధ్యతలు, ఇంకా ఇతర పనుల వల్ల ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితుల్లో ప్రతీది ప్రభువుకే చేస్తున్నామనే తలంపు ఏవిధంగా శాంతినిస్తుంది? ఎక్కువ బాధ్యతతో వ్యవహరించాలని ఎందుకు అనిపిస్తుంది?

❋✶❋